హైదరాబాద్ వార్త



# మాడభూషి శ్రీధర్‌కు దేవులపల్లి పురస్కార ప్రదానం



శ్రీధర్‌ను సత్కరిస్తున్న నిత్యానందరావు, శివారెడ్డి, చెన్నయ్య తదితర అతిథులు

**నాంపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :** న్యాయశాస్త్ర పరిశోధకుడు, రచయిత డా. మాడభూషి శ్రీధర్‌కు ఆధునిక తెలంగాణ వైతాళికుల్లో పేరెన్నికగన్న డా. దేవులపల్లి రామానుజరావు సాహితీ పురస్కారాన్ని సోమవారం ప్రదానం చేశారు. బొగ్గులకుంట పరిషత్తులో డా. దేవులపల్లి 108వ జయంతిని పురస్కరించుకుని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఈ పురస్కారం శ్రీధర్‌కు అందజేశారు. పురస్కారం కింద 25వేల నగదు, జ్ఞాపిక, శాలువా, ప్రశంసాపత్రంతో సత్కరించారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు తదితరరులు పాల్గొని మాడభూషి శ్రీధర్ వేదకళ్యాణితో కలిసి రచించిన తిరుప్పావై తెలుగు, ఆంగ్లానువాదం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆత్మీయ అతిథిగా పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు పాల్గొనగా, సిల్మానాయక్ వందన సమర్పణ చేశారు.

# ఆసాంతం ఆంక్షల చట్రం..

**ఓయూలో కట్టుదిట్టమైన భద్రత నడుమ సిఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**24 గంటల ముందు నుంచే బిఆర్ఎస్‌వి నేతల ముందస్తు అరెస్టు**

**ఓయూ మార్గంలో ఇరువైపులా కంచె ఏర్పాటు**

**అధికారులకు మాత్రమే అనుమతి**

**మీడియాకూ నో యంత్రీ**



విద్యార్థులతోపాటు బయటివారు ఎవరూ రాకుండా ఉండేందుకు రోడ్డుకు ఇరువైపుల భారి ఇనుప కంచె వేయడంతో నిర్మానుష్యంగా మారిన ఓయూ ప్రాంగణం

**తార్నాక, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఒ.యూలో విధ్యార్థి సంఘాలు, బీఆర్ఎస్వీ నాయకులు సిఎం పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సీలో సోమవారం పోలీసుల నిర్భం దంలో సిఎం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయాల్సిన పరిస్థితి నెల కొంది. సిఎం రేవంత్ ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించనున్న నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఎం పర్యటనను అడ్డుకుంటామని పలు విద్యార్థి సంఘాలు హెచ్చరించటంతో క్యాంపస్‌లో పోలీసులు భారీగా మోహరించారు. దాదాపు సిటి పోలీసులంతా ఇక్కడే ఉన్నారు.

నగర సిపి సీవీ ఆనందర్‌తో పాటు పలువురు డీసీపిలు, ఏసీపిలు, ఇన్స్‌పెక్టర్లు స్వయంగా ఎవరు ఒ.యూలోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆదివారం రాత్రి నుంచే పోలీసులు పలువురు బీఆర్ఎస్వీ నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. ఓయూ మార్గంలో ఇరువైపులా కంచెలు ఏర్పాటు చేశారు. సీఎం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసే ప్రాంతంలో ఒ.యూ అధికారులు, పోలీసులు తప్ప ఎవరికి అనుమతినివ్వలేదు. మీడియాను ప్రతినిధులను కూడా అనుమతించలేదు. అదేవిదంగా ఠాగూర్ అడిటోరియంలో జరిగిన తెలంగాణ విద్యారంగంలో రాల్సిన మార్పులు ప్రభుత్వ ప్రణాళికలు అనే అంశంపై మాట్లాడేందుకు వచ్చిన సీఎం కార్యక్రమానికి సైతం కేవలం కొందమందిని మాత్రమే అనుమతినిచ్చారు. మీడియా వారిని కూడా అనుమతినివ్వలేదు. దీంతో ఠాగూర్ ఆడిటోరియంలో బయటనే ఒ.యూ పాసులు ఉన్నా వారు కూడా ఎదిరి చూసి బయటకు వెళ్లిపోయారు. అక్కడ సెక్యూరిటిగా ఉన్నా పోలీసులు మీడియాకు అనుమతిలేదని ఖచ్చితంగా చెప్పి

**బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాలోనే హాస్టల్స్ భవనాలకు శంకుస్థాపనలు....**

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నిర్మించిన హాస్టళ్ భవనాలను సీఎం రేవంత్ రెడ్డి తమ హాయాంలో చేశామని గొప్పలు చేప్పుకోవడమేమిటని పలువురు బీఆర్ఎస్వీ నేతలు మండిపడ్డారు. తమ నాయకులు, విధ్యార్థులను ఎక్కడికక్కడే అరెస్టు చేయడంపై రేవంత్ రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విధ్యార్థినాయకులు మాట్లాడుతూ జాబ్ క్యాలండర్ ఎక్కడని, యూనివర్సిటీలో ఆధ్యాపక నియామకాలు ఎక్కడని ప్రశ్నించారు. విద్యార్థులు పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు ఎక్కడన్నారు. ఏటా 2లక్షల ఉద్యోగాలు ఎక్కడన్నారు. రూ. 5లక్షల విద్యా బరోసా కార్డు ఎక్కడని వారు ప్రశ్నించారు. విధ్యాశాఖలో ఎన్నో సమస్యలున్నాయని వాటిని పరిష్కరించాలని బీఆర్ఎస్వీ రాష్ట ఉపాధ్యక్షుడు డా. తుంగబాలు ఆరోపించాడు.

## ఖైరతాబాద్ మహాగణపతి ఆగమాన్



నేత్రాలకరణ అనంతరం భక్తులకు దర్శనమిచ్చిన ఖైరతాబాద్ గణపయ్య

**వైభవంగా నేత్రోత్సవం**

**69 అడుగుల ఎత్తున మూడు తలలతో నిల్చున్న గణపయ్య**

**తలపై పడగవిప్పిన ఐదు సర్పాలు - ఎనిమిది చేతులు**

**శాంతమూర్తిగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల సమేతంగా దర్శనం**

**పక్కనే పూరి జగన్నాథుడు సుభద్ర, బలరాముల సమేతంగా, లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామినీ ముస్తాబు**

**మండపాల్లో కుడివైపున కన్యకా పరమేశ్వరి ఎడమవైపు గజ్జెలమ్మ విగ్రహాలు**

**ఒక్క రోజు ముందుగానే దర్శనం**

**హైదరాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** నవరాత్రులకు ఖైరతాబాద్ మహా గణపతి ముస్తాబయ్యారు. ఈసారి శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ విగ్రహానికి తుది మెరుగులు దిద్దారు. సోమవారం గణపతి కనుపాపలను గీసి జీవం పోశారు. విగ్రహ నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. ఈ విగ్రహానికి ప్రస్తుతం ప్రధాన శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ నాయకత్వంలో రంగులు వేస్తున్నారు. ఈ ఏట వినాయక చవితికి విఘ్నేశ్వరుడు 69 అడుగుల ఎత్తున శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా కొలువుదీరనున్నాడు.

వినాయక చవితికి మరో రోజు ఉండగానే మహా గణపతిని చూసేందుకు సందర్శకుల తాకిడి పెరిగింది. సెల్ఫీలు, ఫొటోలు, వీడియోలు తీసుకోవడం, సోషల్ మీడియాలో హడావిడి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈసారి ఒక రోజు ముందుగానే సందర్శకులను అనుమతించనున్నారు. మహా గణపతి శాంతమూర్తిగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల సమేతంగా రూపు దిద్దుకుంటున్నాడు. పక్కనే పూరి జగన్నాథుడు సుభద్ర, బలరాముల సమేతంగా, లక్షీ ్మ సమేత హయగ్రీవ స్వామిని ముస్తాబు చేశారు. మండపాల్లో కుడివైపున కన్యకా పరమేశ్వరి ఎడమవైపు గజ్జెలమ్మ విగ్రహాన్ని సిద్ధం చేశారు. సెప్టెంబర్ 6న మహాగణపతి నిమజ్జనం నిర్వహించనున్నారు.

**తయారీకి ప్రధానంగా వాడినవి...**

గణేషుడి విగ్రహం తయారీ కోసం 30 టన్నుల స్టీలు, 30 కిలోల బరువుండే వెయ్యి సంచుల గుజరాత్ బంక మట్టిని ఉపయోగించారు. 25 కిలోల బరువు గల 70 సంచుల వరిపొట్టుతో, 20 కిలోల బరువైన 50 బండిళ్ల వరిగడ్డితో రంగులు, ఇతర వస్తువులతో మహాగణపతి విగ్రహాన్ని తయారు చేస్తున్నారు. ఈ విగ్రహం నిర్మాణానికి 84 రోజుల సమయం పట్టింది. విగ్రహం వెడల్పు 28 అడుగులు ఉంది. దీనిని తయారు చేసేందుకు 125 మంది కళాకారులు పాల్గొన్నారు.

**విగ్రహం విశిష్టతలు..** ఈసారి విగ్రహం మూడు తలలతో నిల్చున్న భంగిమలో ఉంటుంది. తలపై పడగవిప్పిన ఐదు సర్పాలు ఉంటాయి. మొత్తం ఎనిమిది చేతులు ఉంటాయి. చేతుల్లో కుడివైపు పైనుంచి



తిలకించటానికి వచ్చిన అశేష జనసందోహం

ఆయుధం, సుదర్శన చక్రం, రుద్రాక్షమాల, అభయహస్తం చూపుతూ ఉంటాయి. ఎడమవైపు చేతుల్లో పైనుంచి పద్మం, శంఖం, లడ్డూ ఉంటాయి. విగ్రహం దిగువన కుడివైపు పూరీ జగన్నాథ స్వామి ఉంటారు. ఎడమవైపు శ్రీ లలితా త్రిపురసుందరి విగ్రహాలు ఉంటాయి. వినాయకుడి మండపానికి కుడివైపున ఉన్న మండపంలో దాదాపు 25 అడుగుల ఎత్తులో శ్రీలక్షీ ్మ సమేత హయగ్రీవ స్వామిని ఉంచనున్నారు. ఎడమవైపు ఉన్న మండపంలో శ్రీ గజ్జలమ్మ కొలువు దీరుతారు. మహాగణపతి ఎత్తు మాత్రమే కాదు... ఆకారానికి కూడా అత్యంత ప్రత్యేకమనే చెప్పాలి. గడిచిన 70 ఏళ్లుగా వివిధ రూపాల్లో ఖైరతాబాద్ గణేష్ దర్శనమిస్తున్నాడు. 2014లో 60 అడుగుల ఎత్తుకు చేరిన గణపతి రూపాన్ని ప్రతి సంవత్సరం ఒక అడుగు తగ్గించాలని కమిటీ నిర్వాహకులు నిర్ణయించారు. దీనిని 2018 వరకు ఒక్కొక్క అడుగు తగ్గించి, 55 అడుగులకు తీసుకువచ్చారు. మళ్లీ తిరిగి భక్తుల కోరిక మేరకు 2019లో అత్యధికంగా 61 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 2020లో కరోనా కారణాల వల్ల కేవలం 9 అడుగుల ఎత్తులో గణపతిని తయారు చేయగా, 2023లో 63 అడుగులు గణేషుడు భక్తులకు కనువిందు చేశారు. గత సంవత్సరంతో 70 ఏళ్ల పూర్తి చేసుకోగా ఏకంగా 70 అడుగులు ఎత్తులో

## జూబ్లీహిల్స్‌లో కొత్తగా 79 పోలింగ్ స్టేషన్లు

**ఉప ఎన్నికలకు ప్రతిపాదనలు**

**-జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ సూచన మేరకు పోలింగ్ స్టేషన్ల రేషన



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.వి.కర్ణన్

లైజేషన్‌పై అభ్యంతరాలు సమర్పించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ... ఇప్పటివరకు ఉన్న 320 పోలింగ్ స్టేషన్ల స్థానంలో 408 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించామని తెలిపారు. గతంలో 132 లొకేషన్లలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 139 లొకేషన్లలో ప్రతిపాదించామని వివరించారు. అదనంగా 79 కొత్త పోలింగ్ స్టేషన్లు మిగతా 3లో



## ఖైరతాబాద్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**రూట్ మ్యాప్‌ను విడుదల చేసిన సిపి**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ బడా గణేష్‌ను దర్శించుకోవడానికి నగరం నలుమూలల నంచే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు, దేశ, విదేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ప్రతిరోజు ఉదయం 11 నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ సంబంధిత రూట్ మ్యాప్‌ను విడుదల చేశారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రిం చడానికి సందర్శకులు వీలైనంతా వరకు ఆర్టీసీ బస్సు, మెట్రో, ఎంఎంటీఎస్ వంటి ప్రజా రవాణాను ఉపయోగించు కోవాలన్నారు.

**పార్కింగ్ సదుపాయాలు..**

1. నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ గార్డెన్ మీదుగా వచ్చే సందర్శకుల వాహనాల కోసం ఐమాక్స్ పక్కన గల హెచ్ఎండీఏ గ్రౌండ్, ఎన్టీఆర్ గార్డెన్, ఐమాక్స్ ఎదురుగా గల ఖాళీ స్థలం, సరస్వతి స్కూల్ ప్రాంగణం, రేస్ కోర్స్ రోడ్ ప్రాంతాలలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు.
2. ఖైరతాబాద్ జంక్షన్ వైపు నుంచి వచ్చే సందర్శకుల వాహనాల కోసం విశ్వేశ్వరయ్య భవన్‌లో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు.



## నడిరోడ్డుపై దాదాగిరి

**ఫార్చునర్ కారును ఓవర్ టేక్ చేశారని చితకబాదుడు**

**చార్మినార్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** చార్మినార్,ఆగస్టు 25, ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులపై కారులో వచ్చిన ముగ్గురు యువకులు విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే ఇద్దరు యువకులపై ముగ్గురు వ్యక్తులు క్రికెట్ బ్యాట్‌తో దాడి చేయటం పట్ల పాతబస్తీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాడి జరిపిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ కథనం ప్రకారం.....జహంగీర్‌బాగ్ చెందిన సయ్యద్ యూసుఫ్ (32) సయ్యద్ అబేద్ (31) కలిసి ద్విచక్ర వాహనంపై జహంగీర్‌బాగ్ వైపు వెళుతున్నారు. బండ్లగూడ ప్రాంతానికి చెందిన జకీ (31), అబ్దుల్ సఫీ (18), మైనర్ బాలుడు ముగ్గురు కలిసి కారులో ప్రయాణం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాన్ని యూటర్న్ తీసుకుంటున్న సమయంలో కారు వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ విషయంలో వారి మధ్య వివాదం చోటు చేసుకుంది. కారు నుంచి దిగిన జకీ, అబ్దుల్ సఫీ, మైనర్ మిగతా 3లో




బైక్‌ను ఢీ కొట్టి.. రోడ్డు పక్కకి పల్టీ కొట్టిన ప్రైవేట్ బస్సు

## జీడిమెట్లలో ప్రైవేట్ బస్సు బీభత్సం

**నిద్రమత్తులో బైక్‌ను ఢీ కొట్టిన డ్రైవర్ - కార్మికుడికి తీవ్ర గాయాలు**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** జీడిమెట్లలో ప్రైవేట్ బస్సు బీభత్సం సృష్టించింది. రోడ్డుపై వెళ్తున్న బైక్ పైకి బస్సు దూసుకెళ్లడంతో బైకిస్ట్‌కి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. గాజులరామారం సంజయ్ గాందీనగర్‌కు చెందిన కాటంస్వామి(54) ఇంటినుండి షాపూర్‌నగర్ ఆదర్శ్‌బ్యాంక్ ముందునుండి మిక్సింగ్ ఆపరేటర్‌గా పనిచేసుకునేందుకు కంపెనీకి బైక్‌పై వెళుతున్నాడు. వెనకనుండి వచ్చిన ప్రైవేట్ కంపెనీ ఆర్‌డిపిఎల్‌కు చెందిన ఎల్చెర్ బస్సు అతివేగంగా అజాగ్రత్తగా నిద్రమత్తులో బలంగా ఢీకొట్టింది. దీనితో స్వామి ఒక్కసారిగా నేలపై పడి తలకు, బుజానికి, శరీర భాగాలకు గాయాలు అయ్యాయి. వెంటనే ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం మిగతా 3లో



కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## ఆధ్యాత్మికత విలువలను పెంచుకోవాలి

**-రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**చిక్కడపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతతో కూడిన విలువలను పెంచుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఆర్టీసికళాభవన్‌లో సెత్ ఘూసిరామ్ గోపీకిశన్ బద్రుకా ఎడ్యుకేషనల్ సొసైటీ, బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్య ద్వారా సమాజ సేవ చేయాలని, బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పె మిగతా 3లో

## కర్రీ పాయింట్లు



గంగా భవానీ ఫుడ్స్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న ఎఎంసి గాయత్రీదేవి సిబ్బంది

**కుళ్లిపోయిన కూరగాయాలు - వంట గదుల్లో బొద్దింకలు**

**నాసిరకం వంట నూనెతో ఆహార పదార్థాలు**

**ప్రకాశం నగర్ ఫుడ్ సెంటర్లలో జుగుప్సాకర వాతావరణం**

**స్థానికుల ఫిర్యాదుతో అధికారుల తనిఖీ**

**అప్పటికప్పుడే సీజ్**

**బేగంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త :** నగరంలోని హోటల్స్, కర్రీపాయింట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. కాలం చెల్లిన ఆహార పదార్థాలు డీప్ ఫ్రీజర్లలో నిల్వ ఉంచుతూ కస్టమర్లకు వేడి వేడిగా రంగులద్ది సరఫరా చేస్తుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. వీటిపై నిత్యం నిఘా పెట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ కొరవడుతోంది. దీంతో నగరంలో ఇలాంటి హోటల్స్‌సంఖ్య విచ్చల విడిగా పెరుగుతోంది. వీటికి తోడు కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు కూడా అపరిశుభ్రమైన కిచెన్లలో వంటలను వండి వడ్డిస్తూ ప్రజలకు అనారోగ్యాన్ని పంచుతున్నారు. తాజాగా బేగంపేట ప్రకాశం నగర్‌లోని గంగా భవానీ ఫుడ్స్ సెంటర్ కిచెన్‌లో కుళ్లిపోయిన కూరగాయాల వినియోగంతో పాటు రంగు వెలిసిన గోడలపై వేల సంఖ్యలో బొద్దింకలు సంచరిస్తున్న దృశ్యం కొంతమంది అధికార పార్టీ నాయకుల కంటపడింది. విశాల్ సుధాం తదతరులు బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో ఎఎంసి గాయత్రీదేవి ఆధ్వర్యంలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్ స్వాతి, ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌లు ప్రకాశంనగర్‌లోని గంగాభవానీ ఫుడ్స్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్‌తో పాటు లోపల ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ట్రేడ్ లైసెన్స్ కూడా లేకుండా ఫుడ్స్ సెంటర్ నిర్వహిస్తున్నారని గుర్తించారు. హోటల్‌లో వాడుతున్న నూనె రంగు



మారి ఉండటం, కిచెన్ మొత్తం పూర్తిగా బొద్దింకలు సంచరిస్తుండటంతో అధికారులు విస్మయం చెందారు. వెంటనే సెంటర్‌ను సీజ్ చేసారు. ఈ తనిఖీలలో అధికారుల వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశాల్ సుధామ్, చిరంజీవి తదితరులు ఉన్నారు. అయితే కాంగ్రెస్ నేతలు ఫుడ్ సెంటర్‌ను సందర్శించిన వెంటనే అప్రమత్తమైన సదరు నిర్వాహకులు రాత్రికి రాత్రి గోడలకు తెల్లం సున్నం వేయించారు. ఈ సందర్భంగా ఎఎంసి గాయత్రీదేవి మాట్లాడుతూ హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లు, కర్రీ పాయింట్లు కిచెన్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, తప్పకుండా లైసెన్స్ కల్గి ఉండాలని లేకుంటే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అలాగే డీప్ ఫ్రీజర్లలో ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచరాదన్నారు. మోతాదుకు మించి రంగులు వేయవద్దని, కాలం చెల్లిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించవద్దని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**జీడిమెట్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోమవారం రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుని కలిసి కోరారు. హైదరాబాద్‌లోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో కలిసి పలు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి నిధుల నుండి రూ. 25కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గతంలో ఇదే విషయంపై మంత్రి దృష్టికి తీసుకు వచ్చినట్లు గుర్తు చేశారు. త్వరతగతిన నిధులను మంజూరు చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై వెంటనే నిధులను మంజూరు చేసేందుకు అధికారులకు సూచిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు.


మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీశైలం గౌడ్


వినతిపత్రం అందజేస్తున్న బిజిపి నేత ఆకుల సతీష్

## అక్రమ నిర్మాణాలకు నోటీసులతో సరా!

**నిజాంపేట్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** అక్రమాలు, అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజిపి నాయకుడు ఆకుల సతీష్ కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూములు, చెరువు నందు అక్రమ అనుమతులు, నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన నోటీసులతోనే సరిపెడుతున్నారని అన్నారు. అక్రమదారులకు సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీస్తూ, వారిపై చర్యలు తీసుకోకుంటే మున్సిపల్ కమిషనర్‌పై కలెక్టర్‌కి ఫిర్యాదు చేసి, హైకోర్టులో కేసు వేస్తామని హెచ్చరించారు.

## ఐదు లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

**నిజాంపేట్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టియుడబ్ల్యూజె) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గద్ద మీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీలోపు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబా, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.


జిహెచ్‌ఎంసి అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## వారాంతపు సంతను మార్చండి

**జీడిమెట్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త :** సుభాష్ నగర్ 130 డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు అంగిడి మల్లేష్, దేవర రమేష్ ఆధ్వర్యంలో సోమవారం గాజులరామారం సర్కిల్ 26 జిహెచ్‌ఎంసి కమిషనర్ మల్లారెడ్డి, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్‌లను కలిసి వారంతపు కూరగాయల మార్కెట్‌పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరారం మెయిన్ రోడ్డు నుండి లక్ష్మీ మ్ నగర్ వైపు వెళ్లే రహదారిలో ప్రతి శనివారం వారంతపు కూరగాయల మార్కెట్‌ను నిర్వహిస్తారని, దీని వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి వాహనదారులు గంటలు గంటల సమయం వేచి ఉండాల్సి వస్తుందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ కూరగాయల సంతను మెయిన్ రోడ్డు నుండి తొలగించి పక్కన గల్లీలలో ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ 130 డివిజన్ బిజెపి నాయకులు ప్రతికంఠం బాలరాజు, పత్తికొండ సుధాకర్, శ్రమశక్తి అవార్డు గ్రహీ తసుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస భరితంగా భజన పోటీలు

**మెహిదీపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త :** భజన భారతి మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన పోటీలు ఉల్లాస భరితంగా ముగిశాయి. కార్వాన్ అన్నపూర్ణ దేవాలయంలో జరిగిన ఈ భజన పోటీల్లో పురుషులు, స్త్రీలు, బాలురు, బాలికలకు నాలుగు వేర్వేరు విభాగాల్లో పోటీలను నిర్వహించగా మొత్తం 21 జట్లు పాల్గొన్నాయి.


రామంతాపూర్ ఎడిఆర్‌ఎం అసుపత్రి రహదారిలో గుంతల రోడ్ల కారణగా కింద పడిపోయిన వినాయక విగ్రహం దృశ్యం.

## గణేశ్ విగ్రహం తరలింపులో అపశృతి

**ఉప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో భారీ వినాయకుడి విగ్రహాన్ని పతిష్టించేందుకు తీసుకుని వస్తుండగా అపశృతి చోటుచేసుకుంది. రామంతాపూర్ ఎడిఆర్‌ఎం అసుపత్రి రహదారిలో రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల టాక్టర్‌పై తరలిస్తున్న వినాయకుడి విగ్రహం ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయింది. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ స్థంభించింది. దీంతో నిర్వహకులు అందోళనకు గురైయ్యారు. ప్రమాద సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ఎవరికి ప్రమాదం జరుగలేదని స్థానికులు తెలిపారు. అధికారులు అక్కడికి చేరుకుని తిరిగి వినాయకుడి విగ్రహాన్ని క్రేన్ సహాయంతో పైకి ఎత్తి వాహనంలో మండపానికి తరలించారు. రహదారి గుంతలమయంగా ఉండడం వల్లే ప్రమాదం జరిగిందని పలువురు స్థానికులు పేర్కొన్నారు.

## చిన్నారులకు దుప్పట్లు పంపిణీ

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తమకు ఉన్నదాంట్లో కొంత ఇతరులకు సహాయం చేసినప్పుడే జీవితంలో తృప్తి ఉంటుందని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి అన్నారు. సోమవారం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని సారథీ కోఆపరేటివ్ సొసైటీలో ఆదర్శ్ ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్‌లో పిల్లలకు రెయిన్ కోట్లు, దుప్పట్లు నోటు బుక్కులు కంపాస్ బాక్స్‌లు పంపిణీ చేశారు. అనంతరం తన తమ్ముడు దివంగత దీరజ్ వర్ధంతిని పుస్కరించుకుని ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్, కరణ్‌సింగ్, మెరాజ్, రాజశేఖర్, నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# మూసివేసిన కల్లు దుకాణాలను తక్షణమే తెరిపించాలి

**సైఫాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కల్తి కల్లుపేరుతో మూసివేసిన కల్లు దుకాణాలను తెరిపించాలని, దీనికి సంబంధించిన జివో నెంబరు 93ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట గీత కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ, తెలంగాణ గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, సంఘాల నాయకులు బాలగోని బాలరాజుగౌడ్, అయిలి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ సామాజిక వర్గంపై కక్ష గట్టి జివో నెంబరు 93ను తీసుకువచ్చి కల్తి కల్లు పేరుతో దుకాణాలను మూసివేస్తూ గీతవృత్తిదారులకు తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు.


జివో ప్రతులను చించి వేస్తున్న నాయకులు

కల్లుగీత సొసైటీలకు బార్‌లు, వైన్ షాపులలో 25 శాతం రిజర్వేషన్‌లు కేటాయించి, 50 శాతం సబ్సీడీతో అమలు చేయాల న్నారు. చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పది లక్షల రూపాయలు చెల్లించాలని ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమిని వనాలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి జివో నెంబరు 93 ప్రతులను సమర్పించారు. తొలుత జివో ప్రతులను చించివేశారు. మాజీ ఛైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, గౌడ సంఘాల నాయకులు అంబాల నారాయణగౌడ్, ఎస్.దుర్గయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఐకమత్యంతో పనిచేస్తేనే కాలనీ అభివృద్ధి

**పేట్ బషీరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** సంక్షేమం సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆర్.క్రిష్ణ కుమార్ గౌడ్, నూతన సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉంటే పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బి.సర్వేశ్వర్ రావు, జి.జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు జీ.మల్లేష్, పి.ఎస్ రమేష్, జనరల్ సెక్రటరీ ఆర్. క్రిష్ణ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రటరీ వై.శ్రీనివాస్ రావు, పి.వెంకట్ రెడ్డి, కోశాధికారి పి.శ్రీనివాస్, నిర్వాహకులు పి.బసంత్, సి.శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ జి.శ్రీధర్, ఏ.పెంటయ్య, ఆర్.బాలయ్య, సి.సురేష్, ఆర్. ఎస్.రాజేశ్వర్ రెడ్డి, కె.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం

**జగద్గిరిగుట్ట, ఆగస్టు 25, ప్రభాతవార్త :** అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవా లయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు భూగర్భ పంపును బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. అంతకుముందు భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవా లయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారమును ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవ స్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవా లయం కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

## మాజీ మంత్రి సోదరుడు రాజుకుమార్ గౌడ్ మృతి

**కంటోన్మెంట్,ఆగస్టు 25 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న మాజీ మంత్రి ముఖేశ్ కుమార్ సోదరుడు, బిఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ మామ మూల రాజుకుమార్ గౌడ్ సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతి చెందడం పట్ల మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో విషాదఛాయలు అలుము కున్నాయి. విషయం తెలుసుకున్న బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్ ముప్పిడి గోపాల్ ఆయన భౌతికాయంపై పుష్పగుచ్ఛాలు అందజేసి శ్రద్ధాంజలి ఘటించారు.


రాజుకుమార్ గౌడ్ (ఫైల్)

## క్రైస్తవులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటి డిమాండ్

**సైఫాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** సమాజానికి విద్య, వైద్య తదితర రంగాలలో సేవలను అందిస్తున్న క్రైస్తవులు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఉపవాస దీక్షలు చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటి ఆరోపించింది. ఇప్పటికైన ప్రభుత్వం గతంలో క్రైస్తవులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో క్రైస్తవులంతా రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా తమ ఆవేదనను తెలియజేయవలసి వస్తుందని యూనిటి హెచ్చరించింది. సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనిటి ముఖ్య ప్రతినిధులు డా.సాదు సత్యనాథ్, బిషఫ్ సింగం విల్సన్, డా.సుక్కా డానియేల్, సుధీర్, డా. రాధామ్యాథ్యూస్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో యూనిటి ప్రతినిధులు బిషప్ ఆనంద్, డా.అబ్రహం, రేవరెండ్ ఏసైయ్య, సిస్టర్ స్వరూప, నిర్మలా తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న యూనిటి ముఖ్య ప్రతినిధులు

## పర్యావరణ అనుకూల విధానాలకు విశేష స్పందన

**సికింద్రాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండీ లోని ఏం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో సోమవారం జీ.హెచ్.ఎం.సీ. మట్టి వినాయక విగ్రహాల పంపిణీని పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో సైతం పర్యావరణ అనుకూల విధానాలకు స్పందన లభిస్తోందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలకు అధికార యంత్రాంగం సహకరించాలని, అన్నీ ఏర్పాట్లు జరపాలని పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఆనందంగా ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్లు సామల హేమ, శైలజ, ప్రసన్న లక్ష్మీ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

## విద్యార్థినుల కోసం 'సఖి సురక్ష అభియాన్'

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి జేఎన్‌టియూ దగ్గర ఇగ్నైట్ జూనియర్ కాలేజీలో ప్రైమ్ 9 సీఈవో కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం సఖి సురక్ష అభియాన్ కార్యక్రమంలో అమ్మాయిల ఆరోగ్యం, ఇంటిమేట్ హైజీన్, పిసిఒడి, పిసిఓఎస్ వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని విద్యార్థినులకు ప్రోత్సాహం అందించారు.



కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్


రెజిమెంటల్ బజార్‌లో రోడ్డుపనులను ప్రారంభిస్తున్న ఎంపి ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే శ్రీగణేష్,కార్పొరేటర్ దీపిక తదితరులు

## మోండా డివిజన్‌ను గ్రేటర్‌లోనే ఆదర్శంగా మారుస్తా

### ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ

**కంటోన్మెంట్,ఆగస్టు 25 ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలోని మోండా డివిజన్‌లో సకల సౌకర్యాలు మెరుగుపర్చి ఆదర్శ డివిజన్‌గా మార్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. రెజిమెంటల్ బజార్‌లో 1.08 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికలతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్‌వంటి సౌకర్యాలు మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భద్రినాథ్ యాదవ్, అల్లాడి గౌరి శంకర్, సి.సంతోష్ యాదవ్, నాగేశ్‌యాదవ్, వరలక్ష్మి, బాబురావ్, నందికంటి రవి, గణేష్ దేవాలయం చైర్మన్ అరవింద్ యాదవ్, బిజెపి నేతలు పిట్ల నాగేశ్, కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి కృషి

**కంటోన్మెంట్,ఆగస్టు 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. 5వ వార్డు రాధిక కాలనీలో 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, పార్కుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ వంశా తిలక్, కాలనీ అధ్యక్షురాలు డాక్టర్ ఉమశ్రీ, ప్రతినిధులు చంద్రశేఖర్, సునీత, ప్రసాద్, శ్రీనిత, సుగుణారెడ్డి, హరిశ్, రీతూ తదితరులు పాల్గొన్నారు.


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బానుక నర్మధ



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్ దీపిక తదితరులు

## పేద విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలి : బండారు దత్తాత్రేయ

**కంటోన్మెంట్,ఆగస్టు 25 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు వారికి తగిన ప్రోత్సాహాన్ని అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. జేసిఐ సికింద్రాబాద్, ఎస్‌జేసి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వపాఠశాలలో చదివి 10వ తరగతిలో 85 శాతం మార్కులు సాధించిన వంద మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 3 వేల చొప్పున స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. గత 6 సంవత్సరాల నుంచి పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, సంస్థ ప్రతినిధులు గంప నాగేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు

### తెలంగాణ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ నందకుమార్

**చిక్కడపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యుత్తుకు సంబంధించిన సమస్యలను క్షుత్రస్థాయిలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలంగాణ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ (విద్యుత్తు ప్రధాన భద్రతాధికారి) కె.నందకుమార్ హామీ ఇచ్చారు. సోమవారం రాష్ట్ర విద్యుత్ గుత్తేదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మాజీద్ నేతృత్వంలో ప్రతినిధి బృందం నందకుమార్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. క్షేత్ర స్థాయిలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరువు పెట్టుకున్న సంఘం అన్ని సమస్యలను ప్రస్తావించింది. క్షేత్ర స్థాయిలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించింది. మొదటి సారి కలిసినప్పటికీ ఫీల్డ్ లో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కారించాలని కోరింది. నందకుమార్‌ను కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీను, కోశాధికారి సుజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ డిగ్రీ కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం

**చిక్కడపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డాకస్టర్ బిఆర్.అంబేద్కర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాజయోగిని దాదీ ప్రకాశమణి 18వ స్మృతి దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అతిథులుగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సరోజా వివేక్, రాష్ట్రఉన్నత విద్యామండలి పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, సంఘసేవకులు లింగా ప్రకాష్, పలు మంది అతిథులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల జాయింట్ సెక్రటరీ పీవీ. రమణకుమార్, కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

**నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ సదస్సు**

విద్యానగర్‌లో వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన బికామ్, బిబిఎ, బిఎ పిపిజి, బిసిఎ, బిఎస్‌సి(ఫిజికల్ సైన్స్), లైఫ్‌సైన్స్, బిఎ, బిఎ ఎల్ విద్యార్థులకు ఐక్యుఏసి ఆధ్వర్యంలో ఓరియంటేషన్ ప్రోగ్రాము కళాశాల ప్రధానాచార్యులు డా.కె.ప్రభు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు వెంకట ఈశ్వర్, డా. ఆర్. లావణ్య,శితిది కోఆర్డినేటర్ డా.పద్మజ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేతన కోడ్, సామాజిక భద్రతా కోడ్‌లను అమలు చేయాలి

**చిక్కడపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కేంద్ర తీసుకువచ్చిన వేతన కోడ్, సామాజిక భద్రతా కోడ్‌లను వెంటనే అమలు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్ వివరించారు. బిఎంఎస్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ కార్యనిర్వాహక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రవిశంకర్ సోమవారం చిక్కడపల్లి బిఎంఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇటీవల భోపాల్‌లో జరిగిన సంఘం జాతీయ సమావేశాల వివరాలను వివరించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆమోదించిన త్రైపాక్షి క కమిటీల ద్వారా కేంద్ర కార్మికమంత్రిత్వ శాఖ ప్రాధాన్యత ఇచ్చి ఆమోదం తెలపాలని అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేత సాయిబాబా

## బాలకృష్ణకు డబ్ల్యూబీఆర్ గోల్డెన్ ఎడిషన్ పురస్కారం రావటం అభినందనీయం

**ముషీరాబాద్, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:** సినీనటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డన్ ఎడిషన్ పురస్కారం దక్కటం అభినందనీయమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీవేశంలో ఆయన మాట్లాడుతూ తండ్రి ప్రమేయం లేకుండా స్వశక్తితో ఎదిగి, అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంలో రాణిస్తున్న బాలకృష్ణ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతో మంది పేదలకు క్యాన్సర్ చికిత్స అందిసున్నారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి, ఆయనకు అరుదైన గౌరవం దక్కటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా, తనకంటూ ఒక వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకున్న బాలకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నల్లెల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, భానుప్రకాష్, కిరణ్ పాల్గొన్నారు.

## పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి

### గోల్నాక డివిజన్ కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:** పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. సోమవారం గోల్నాక డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్డును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డును తవ్వి, పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్లపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు తవ్వి, వదిలేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే రోడ్డు పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.


తవ్వి వదిలేసిన రోడ్డు

## త్వైకాండో పోటీలకు అవినాశ్ ఎంపిక

**కంటోన్మెంట్,ఆగస్టు 25 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి సెయింట్ ఫీటర్స్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న బింధు కిరణ్ కుమారుడు పొలిశెట్టి అవినాశ్ అండర్ 17 సంవత్సరాల విభాగంలో త్వైకాండో జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడల్ సాధించాడు. సిబిఎస్‌ఈ సౌత్ జోన్ -1 త్వైకాండో ఛాంపియన్‌షిప్ 2025లో గోల్డ్ మెడల్ సాధించాడు. వచ్చే నెల 3 నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి ఒలింపిక్ పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల యాజమాన్యం, వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా కోంబట్ త్వైకాండో స్పోర్ట్ అకాడమీ కోచ్ నర్సింహ్మను అభినందించారు.



అవినాశ్

## జనవాసాల మధ్య నుంచి దాబాను తొలగించాలి

**కంటోన్మెంట్,ఆగస్టు 25 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లి రోడ్డు నెం 2, మసీద్ లైన్ ఫ్లాట్ నెం 64లో జనవాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఏజేఎస్ దాబాను తొలగించాలని లక్ష్మి దీపక్ రెసిడెన్సి, చుట్టు ప్రక్కల ఉన్న కాలనీ వాసులు జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలల నిబంధనలకు విరుద్ధంగా ఏజేఎస్ దాబా నిర్వహించడంతో చుట్టు ప్రక్కల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోకస్ లైట్లు ఏర్పాటు చేయడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు మాచెర్ల కల్పన తదితరులు తెలిపారు.

## అడ్డగుట్టలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలి: సౌందర్య

**అడ్డగుట్ట,ఆగస్టు 25 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు గుంతల మయంగా మారాయని,వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని రోడ్లను మరమ్మత్తు చేయాలని అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య సోమవారం జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని తుకారాంగేట్, శాంతి నగర్, అడ్డగుట్ట ఏ,బి,సి,డి, సెక్షన్లలోని ఆయా ప్రాంతాలు ఇటీవల కురిసిన బారీ వర్షాలకు రోడ్లు అన్ని ధ్వంశమైయ్యాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హంసరాజ్, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మోటార్ సైకిల్ దొంగతనాలు చేయడానికి వచ్చిన ఇద్దరు పాత నేరస్థులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నిందితుల వద్ద నుంచి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి.మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం ఫతులగూడకు చెందిన జి.శివశంకర్‌గౌడ్ (42) ఈ నెల 14న తన హీరో హోండా స్పెండర్ బైక్‌ను మమతా నగర్ రోడ్ నెం.6లో పార్క్ చేశాడు. రాత్రి తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించకపోవడంతో నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసు నమోదు చేసిన పోలీసులు, క్రైమ్ సబ్‌ఇన్స్పెక్టర్ నరసింహ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మోత్కూర్ గ్రామానికి చెందిన బ్యాండ్ మాస్టర్ వడ్డేపల్లి చందు (18), మిర్యాలగూడకు చెందిన కన్నెబోయిన జ్ఞానేశ్వర్ అలియాస్ చింటూ (22) హయాత్‌ను అదపులోకి తీసుకున్నారు.

## ఘనంగా బాబా రాందేవ్ యాత్ర ప్రారంభం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** అర్కేపురం డివిజన్ మార్వాడీ సమాజం ఆధ్వర్యంలో పాదయాత్రను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. అల్కాపురి కాలనీ పార్క్ నుండి శివరాంపల్లిలోని బాబా రాందేవ్ దేవాలయం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అలకాపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వంశీ, భీమ్‌సింగ్, పగడాల ఎల్లన్న, మెగారాజ్, సంసారరామ్, దినేష్, గోపాల్ రెడ్డి, రాంస్వరూప్, మనీష్, నతమాల్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలలో చురుకుగా పాల్గొనాలి

**చార్మినార్,ఆగష్టు 25 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో చురుకుగా పాల్గొనాలని శివదత్‌రాయ్ ఉన్నత పాఠశాల కార్యదర్శి లక్ష్మీ నారాయణ వ్యాస్ అన్నారు. పాతబస్తీ ఉర్దూగల్లీ శివదత్ రాయ్ పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. పాఠశాల ఇంఛార్జి పూజాశర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

**పేట్ బషీరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు సోమవారం బాలానగర్ ఎక్సైజ్ సీఐ యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 11 గంటలకు బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మేడ్చల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి ఆధ్వర్యంలో 6 ద్విచక్ర వాహనాలు, 1 నాలుగు చక్రాల వాహనం వీరంపాట జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## ఓల్డ్ మలక్ పేట్ హనుమాన్ దేవాలయం నూతన చైర్మెన్‌గా దేవులపల్లి నరసింహారావు



దేవాలయం నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

**మలక్ పేట ,ఆగస్టు 25, ప్రభాతవార్త:**
ఓల్డ్ మలక్ పేట్ రేస్ కోర్స్ రోడ్ లోని హనుమాన్ దేవాలయం నూతన కార్యవర్గం చైర్మన్‌గా దేవులపల్లి నరసింహ రావు, సభ్యులుగా లక్ష్మీనరసింహ, జగదీష్, అమర్ నాథ్ గౌడ్, గంటా శ్రీనివాస్ తదితరులు నియమితులయ్యారు. దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో దేవాలయం ఈవో మార్తాండ, ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో వీరి చేత ప్రమాణ స్వీకారం చేశారు. నూతన చైర్మన్గా నియమితులైన దేవులపల్లి నరసింహా రావు మాట్లాడుతూ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాబు శ్రీనివాస్, ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, బుగుడాల సుదర్శన్, నర్సింగ్ రావు, ఫణిందర్, చుక్కా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి




అక్బర్ బాగ్ లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ ఎంకె ఇంకేషాఫ్ అలీ ,టౌన్ ప్లానింగ్ ఏసిపి గజానంద్, అసిస్టెంట్ కమిషనర్ సంజయ్ తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మలక్పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎంకె ఇంకేషాఫ్ అలీ పేర్కొన్నారు. అక్బర్ బాగ్ లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి గజానంద్, అసిస్టెంట్ కమిషనర్ సంజయ్, సూపరింటెండెంట్ షాబుద్దీన్, సిబ్బంది సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో షెడ్డు నిర్మాణం



ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
ఆర్కేపురం డివిజన్ శ్రీరామకృష్ణాపురంకాలనీ ఐటిడిఇఎస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారి కోరిక మేరకు సొసైటీ ఆవరణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధురఉపేందర్‌రెడ్డి తన స్వంత నిధులతో షెడ్డు నిర్మాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఇఎస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు సొసైటీ ప్రాంగణంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం వేదిక ఉన్నప్పటికీ వర్షాకాలంలో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా లేదు. ఒక షెడ్డునూ నిర్మిస్తే సాంస్కృతిక, సంగీత, ఆధ్యాత్మిక, ప్రసాద వితరణ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందన్నారు. వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే షెడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. భవిష్యత్తులో కాలనీ సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, సన్యాసిరావు, నరహరిరావు, గణేష్‌బాబు, ప్రసాద్, భరద్వాజ్, సత్యనారాయణ, శ్రీనివాస్, నారుమంచి, అన్నపూర్ణ, విజయలక్ష్మీ, రాధ, నీలిమ, స్వప్న, అర్చన, సుజాత పాల్గొన్నారు.

## వినాయక మండపం ప్రారంభించిన వజ్రేష్ యాదవ్



బోడుప్పల్ 19వ డివిజన్లో వినాయక మండపం ప్రారంభిస్తున్న మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , నర్సింహారెడ్డి , అజయ్ యాదవ్ , బొమ్మక్ శ్రీనివాస్ ,మాజీ కార్పొరేటర్లు ,తదితరులు

**బోడుప్పల్ ఆగస్టు 25 ప్రభాతవార్త ;** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బొమ్మక్ శ్రీనివాస్ కుమారుడు కీ. శే బొమ్మక్ సందేశ్ జ్ఞపకార్థంగా వినాయకుడి మండపం ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ , ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, బొమ్మక్ కళ్యాణ్ కుమార్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పులకండ్ల జంగారెడ్డి ,ఫకీర్ హరినాథ్ రెడ్డి,పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## గణపతి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ బి.వంశీకృష్ణ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, గణపతి నిమజ్జన ఏర్పాట్లపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నిమజ్జనానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లు, శుభ్రత, ట్రాఫిక్ సమస్య, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.అదేవిధంగా నిర్వాహనకు సంబంధించి పలు సూచనలు చేస్తూ, మహోత్సవాల సమయంలో ప్రజలకు ఇటువంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చింతల అరుణసురేందర్‌యాదవ్, కొప్పుల నరసింహారెడ్డి, పోలీసులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.



చెంగిచెర్ల గాంధీ నగర్ కాలని నూతనంగా ఎన్నికైన శంకర్ , లింగయ్య ,ప్రసాద్ రెడ్డిని సన్మానిస్తున్న కొత్త రవి గౌడ్

# సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం

**నేరెడ్ మెట్, ఆగస్టు 25,ప్రభాతవార్త.**
ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న తరుణంలో విద్యార్థులు సురక్షిత పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఎంతగానో ఉందని నిపుణులు సూచించారు. సోమవారం సైనిక్ పురి భవన్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్, వైఆర్సి సహకారంతో ఫ్యూజన్ టెక్ పరిధిలోని 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ నేరాల రూపాలను వివరించారు. గుర్తింపు దొంగతనం, ఆన్లైన్ మోసాలు, సైబర్ బెదిరింపులు, ఫిషింగ్, హ్యాకింగ్ వంటి ముప్పులపై ప్రత్యేకంగా చర్చించారు. విద్యార్థులకు మరింత స్పష్టత కోసం ప్రత్యక్ష స్కిట్ ప్రదర్శించి, నిర్లక్ష్యంగా ఆన్లైన్‌లో వ్యవహరిస్తే ఎదురయ్యే సమస్యలను జీవంతంగా చూపించారు.పాస్వర్డ్లు, ఓటిపిలు లేదా బ్యాంక్ వివరాలను ఎప్పటికీ పంచుకోవద్దని, తెలియని లింక్లను క్లిక్ చేయకూడదని, బలమైన పాస్వర్డ్లను ఉపయోగించాలని నిపుణులు సూచించారు. అలాగే రెండుకారకాల ప్రామాణీకరణతో ఖాతాలను రక్షించుకోవడం, సోషల్ మీడియా ఖాతాలను గోప్యంగా ఉంచుకోవడం, పోస్ట్ చేసే ముందు ఆలోచించడం వంటి జాగ్రత్తలపై విద్యార్థులకు



మార్గనిర్దేశం చేశారు.ఆన్లైన్ మోసాల నివారణకు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ హెల్ప్‌లైన్ 1930 మరియు అత్యవసర పరిస్థితుల్లో 112 పోలీసు హెల్ప్‌లైన్ వంటి రిపోర్టింగ్ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.నిజ జీవితంలో భద్రత ఎంత ముఖ్యమో, ఆన్లైన్‌లో కూడా అంతే ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. అప్రమత్తంగా ఉండటం ద్వారా మాత్రమే సైబర్ నేరాల నుంచి రక్షించుకోవచ్చు" అని నిర్వాహకులు అన్నా రు.ఈ కార్యక్రమంలో మొత్తం 101 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని, ప్రశ్నలు అడిగి, చర్చల్లో భాగస్వాము లయ్యారు. దీని వల్ల ఈ అవగాహన కార్యక్రమం విజయ వంతంగా, ప్రభావవంతంగా సాగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎసిపి సుబ్బరామిరెడ్డి

**మలక్ పేట ,ఆగస్టు 25, ప్రభాతవార్త:**
గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్ పేట ఏసీబీ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని మలక్ పేట నల్గొండ చౌరస్తాలో సిమ్లా గార్డెన్స్ లో మలక్ పేట డివిజన్ పరిధిలోని గణేష్ మండప నిర్వహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఉత్సవాలను పురస్కరించుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మండపాలను ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పక పాటించాలని పేర్కొన్నారు. మండపాలను ఏర్పాటు చేసుకోవడం కోసం నిర్వాహకులు పోలీసుల వద్ద నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద నీటి డ్రంలను ఏర్పాటు చేసుకోవాలని, లౌడ్ స్పీకర్ల వినియోగంపై సమయపాలన పాటించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లు అనుమతించబడతాయని వివరించారు. విగ్రహాల ప్రతిష్టాపనలు, లైటింగ్, ఊరేగింపులు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాల



సమావేశంలో ప్రసంగిస్తున్న ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి తదితరులు

న్నారు. రాత్రి సమయంలో మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండపాల ఎత్తు పెంచవద్దని, గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మండపాలను అంతే ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్, ఇన్ స్పెక్టర్లు బ్రహ్మ మురారి, పిడమర్తి నరేష్ ,నాను నాయక్ ,అశోక్ కుమార్, డి ఐ భూపాల్ గౌడ్, మండప నిర్వహకులు ఉత్సవ కమిటీ సభ్యులు, ఎస్ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ బాలాపూర్ గణేషుడిని నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు, సాంప్రదాయ నిమజ్జన శోభాయాత్ర, లడ్డూ వేలంలో బాలాపూర్ బొజ్జ గణపయ్య ప్రఖ్యాతిగాంచిన సంగతి అందరికి విదితమే. అయితే ఈ సారి కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సిఎంను ఆహ్వానించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బాలాపూర్‌కు చెందిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సిఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ మేరకు గణేషుని దర్శనానికి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా



సిఎంను ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న మాజీ మేయర్ పారిజాత, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి తదితరులు

యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

**పొన్నం, సీతక్కలకూ ఆహ్వానం**

కాగా గణేష్ నవరాత్రి ఉత్సవాలకు బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క )లను సైతం ఆహ్వానించారు. మంత్రుల నివాసాల్లో కలిసిన పారిజాత, పన్నాల రాజేందర్‌రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, నీరుడు శ్రీరాములు తదితరులు గణేష్ పూజలకు రావాలని వారిని కోరారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బేటి

**ఉప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, రూ.కోటి పరిహారం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రామంతాపూర్ గోకులే నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో ఐదుగురు మృతి చెందడం బాధాకరమన్నారు.మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, సురేష్ యాదవ్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. అదే విధంగా విద్యుత్ ప్రమాదంలోగాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించి వారికి ప్రభుత్వం నుంచి చేయూత అందించాలని కోరారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బాధితులకు అండగా ఉంటామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులు, ప్రజలకు ముప్పుగా మారుతోంది: రామకృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల బాధ్యతా రాహిత్యం, నిర్లక్ష్యం స్థానిక బడంగ్‌పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకే కాకుండా ప్రజల ప్రాణాలకే ముప్పుగా మారే ప్రమాదం ఉందని కార్పొరేషన్ బిజెపి రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బడంగ్‌పేట్ పాత గ్రామ పంచాయతీ కూడలి సమీపం లోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న భూగర్భ మంచి నీటి సంపుకు ఉన్న రంధ్రం నుండి ప్రతి రోజూ విద్యార్థులు ప్రమాదకర స్థితిలో నీటిని తాము భోజనం చేసే ప్లేట్ల ద్వారా తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. భోజన సమయంలో అవే నీటిని తాగుతూ అక్కడే ప్లేట్లు, చేతుల కడుక్కుంటున్న విషయాన్ని ఆయన సోమవారం సాక్ష్యాధారాలతో బహిర్గతం చేశారు. ఈ మేరకు స్పందించిన ఆయన బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఎత్తి చూపారు. చాలా రోజుల నుండి విద్యార్థులు ప్రమాదకర స్థితిలో సంపు నుండి నీటిని తీసుకోవడం ద్వారా వారు ఇబ్బందుల్లో పడే పరిస్థితికి తోడు సంపులో నీరు కలుషితం అవడం ద్వారా పరిసర ప్రాంతా ల ప్రజల ఆరోగ్యాలకే ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడి పరిస్థితిని ఉపాధ్యాయులు కూడా పట్టించుకోకపోవడం శో చనీయమని ఆయన విమర్శించారు. అయితే బడంగ్‌పేట్ సర్కార్ స్కూల్ లో ఈ పరిస్థితిపై ఆయన కమీషనర్ సరస్వతి దృష్టికి తేగా ఆమె సిబ్బం దిని పంపి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు రామకృష్ణారెడ్డి వెల్ల డించారు. విద్యార్థులు జీవితాలతో చెలగాటమాడే విధంగా చర్యలు తీసుకో వడంలో నిర్లక్ష్యం జరిగితే బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఆయన స్పష్టం చేశారు.



సంపు రంధ్రం నుండి భోజనం ప్లేట్‌తో నీటిని తీసుకుంటున్న విద్యార్థి

## నాదర్‌గుల్ మెయిన్ రోడ్డు సమస్యలపై అఖిల పక్ష నేతల భేటీ

**సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో సోమవారం అఖిల పక్ష నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లకు చెందిన పలువురు నాయకులు సమావేశమై గ్రామ ప్రధాన రహదారి సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడంతో రైతులు, వ్యాపారులు, విద్యార్థులతో పాటు అందరికీ కలుగుతున్న ఇబ్బందులపై వారు సమీక్ష జరిపారు. ఈ నేపథ్యంలో ముందుగా డ్రైనేజీకి సంబంధించిన పనులను ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాల లోపు పూర్తి చేయించి ఆ తర్వాత రహదారి విస్తరణ అభివృద్ధి పనులు చేయించాలని వారు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ విషయాన్ని సంబం ధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాదర్‌గుల్ గ్రామ పెద్దలు, మాజీ ఎంపిటిసిలు కందాడి శ్రీరాం రెడ్డి, ఏనుగు రాంరెడ్డి ,భాగ్య నగర్ రైతు సేవా సహకార సంఘం పిఏసి డైరెక్టర్ యెల్చల సుదర్శన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు అంకంగారి కుమార్‌గౌడ్, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, సుదర్శన్, కోటగిరి జంగయ్య, వల్లపు సుభాన్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## ఆసుపత్రులు పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందించే విధంగా ఉండాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, ఆగస్టు 25, ప్రభాతవార్త...**
ఆసుపత్రిలో పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా మెరుగైన సేవలు అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో కొత్తగా మెడికవర్ అధునాతన సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధనాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు అందరికీ అందుబాటులో ఉండాలి విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. మెడికవర్ హాస్పిటల్ ఇండియా చీఫ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్ మహేష్ దెగ్లూరు కర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం కోసం రోగి స్నేహపూర్వకంగా చూడడం కొత్త క్లినిక్ ప్రారంభం మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మొదటి అడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష రెడ్డి, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాలు సమిష్టి కృషితో నిర్వహించాలి

**గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సతీష్ బాబు నీరుకొండ**



కాప్రా గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా నీరుకొండ సతీష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికైన దృశ్యం

**కుషాయిగూడ, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో అధికారులు నాయకులు, ప్రజల సమన్వయంతో సమిష్టిగా ఘనంగా నిర్వహించుకోవాలని కాప్రా గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ అఖిలపక్ష కమిటీ సభ్యులు నీర్కొండ సతీష్ బాబు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయనను గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కన్వీనర్ గా నీరు కొండ సతీష్ బాబును అఖిలపక్ష కమిటీ, ఉప్పల్ నియోజక వర్గం గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ చల్లా ప్రభాకర్, రాఘవరెడ్డి, మర్రి మోహన్ రెడ్డి రమేష్ యాదవ్, వెంకట హరి రాములుయాదవ్, సీతారాం రెడ్డి, తాడూరి గగన్ కుమార్,కుమారస్వామి,వెంకటాచలం , సతీష్ రెడ్డి, కిషోర్ చారి సందీప్ చారి, సోమేష్ నాయుడు, ,సంధ్యారెడ్డి, నర్సిరెడ్డి,రమాదేవి, శివ కామేశ్వరి, శివానంద్, గోబేరు రమేష్ వెంకటేశ్వరరావు, పవన్, నాగరాజు, అప్పి, దశరథ్, ప్రభాకర్ తదితరుల సమక్షంలో నియామించారు.

## పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటాలి : ఎమ్మెల్యే



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ఎఫ్‌సిఐ కాలనీ ప్రతినిధులు.

**వనస్థలిపురం ఆగస్టు 25, ప్రభాతవార్త**
ఎఫ్.సీ.ఐ.కాలనీ కాలనీ ఆహ్వానం మేరకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని కాలనీవాసులచే కలిసి మొక్కల నాటారు. అనంతరం పక్కనే డ్రైనేజీ పొంగి రోడ్డు మీద నిలుస్తున్న ప్రదేశం నందు పర్యటించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జోనల్ కమిషనర్ గారిని ఇక్కడికి తీసుకొనిరావడం జరిగింది అని ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని,అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే కాలనీ పరిసరాల్లో నాటే మొక్కల్లో భాగంగా ఏపుగా పెరిగే మొక్కలు కాకుండా చూడడానికి ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా.రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,మధుగౌడ్,సంజయ్,ఆనంద్ రాజ్,మిట్ట రామ్మోహన్,ముద్దగోని సతీశ్ గౌడ్ మరియు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి చరితం కీర్తనం పుస్తకం ఆవిష్కరించిన ఉప్పల



పుస్తకం ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** నిజాన్ని నిక్కచ్చిగా అక్షర బద్ధము చేసిన అక్షర శిల్పి దివంగత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రాసిన అంకితం పుస్తకావిష్కరణ నాగోల్ డివిజన్ సమతాపురీ కాలనీలోని వారి నివాసంలోని కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధానకార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ వడ్డేపల్లి కృష్ణ రాసిన అంకితం పుస్తకం అద్భుతంగా వుందని అన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని, ఆయన బాటలో వారి కుమారులు నడిచి ఆయనకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు శ్రీకాంత్, శ్రీనాథ్ గంజి సత్యనారాయణ, చిలువేరు రఘురాం, మాయన సత్యనారాయణ, ఈశ్వర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌పార్క్ కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తాం : కార్పొరేటర్

**సైదాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
లింగోజిగూడ డివిజన్ గ్రీన్‌పార్క్ కాలనీ రోడ్డు నెం.1 లో ఒక కోటి 25లక్షల వ్యయంతో పూర్తి చేసిన సిసి రోడ్డును, కాలనీలోని 30 ఫీట్ల రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రీన్‌పార్క్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రామయ్య, పున్నారెడ్డి, చంద్రగుప్తా, దేవేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌గౌడ్, సుధీర్‌రెడ్డి, అనసూయ, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

## కేబుల్స్ కటింగ్‌ను వెంటనే నిలిపివేయాలి : జితేందర్



సిఎం రేవంత్‌రెడ్డికి సమస్యను వివరిస్తున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

**సైదాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కేబుల్స్ కటింగ్ పనులను వెంటనే నిలిపి వేసేలా విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ తెలంగాణ కేబుల్ టివి ఇంటర్నెట్ అండ్ టెలికామ్ సర్వీస్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జితేందర్ మాట్లాడుతూ కేబుల్ టివి, ఇంటర్నెట్ పరిశ్రమ 5లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తూ, 25లక్షల మందికి జీవనోపాధికి మద్దతు ఇస్తుందన్నారు. రామాంతపూర్‌లో జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి తాము తీవ్రంగా చింతిస్తున్నామని, అయితే ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ విద్యుత్‌ను తీసుకువెళ్లవని, విద్యుత్ ప్రమాదాలు కలిగించవని అన్నారు. రామాంతపూర్‌లో జరిగిన దురదృష్టకరమైన సంఘటన అనంతరం కేబుల్ వైర్స్ తొలగింపు పనులతో వినియోగదారుల సేవలకు అంతరాయం ఏర్పడిందని, తమకు భారీ నష్టాలను కలిగించిందన్నారు. మెరుగైన కేబుల్ వ్యవస్థ నిర్వాహణ కోసం తాము చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు మిద్దెల జితేందర్ తెలిపారు.

## చిలుకానగర్ డివిజన్‌కు నిధులు కేటాయించండి



జోనల్ కమిషనర్ హేమంత్‌పాటిల్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ అభివృద్దికి నిధులు కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సోమవారం ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను కోరారు.ఈ మేరకు సోమవారం జోనల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లోని శివాలయం వెనకాల ఇమామ్ వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్, సిసి రోడ్ల వేయాలని, మర్ల మైసమ్మ ఆలయం పక్క వీధితోపాటు, సత్యవతి వీధిలో స్ట్రామ్ వాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్ల కొరకు వేయాలని కోరారు. ప్రశాంత్ నగర్ రోడ్ నెంబర్ 2లో సిసి రోడ్లు, కళ్యాణపురి మర్రిచెట్టు దగ్గర నుండి కళ్యాణపురి పార్క్ వరకు సిసి రోడ్డు వేయాలని విన్నవించారు. బీరప్ప గడ్డ రామాలయం, లైబ్రరీ ఎదురు వీధి,అన్నపూర్ణ కాలనీలో సిసి రోడ్లు కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. అదేవిధంగా డివిజన్‌లోని ఐదు ప్రాంతాలలో ముఖ్యంగా పార్కులలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా విషాతాత్ ఎన్క్లేవ్, అజ్మత్ నగర్ నుండి మల్లికార్జున నగర్ వైపు దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టుకు నిర్మించాలని కోరారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ



మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేస్తున్న రవిప్రసాద్, వాసుదేవరెడ్డి తదితరులు

**సైదాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ వైఆర్‌పి ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ సహకారంతో గత ఎనిమిది సంవత్సరాలుగా మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ కవర్లలో కాకుండా జనుపనారతో తయారు చేసిన సంచులలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మట్టి గణనాధులను పూజించి పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలన్నారు. 20వేల మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వాసుదేవరెడ్డి, శేషగిరిరావు, వెంకట్‌రెడ్డి, సుమన్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, సుధీర్, నాగ తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో వైభవంగా శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాశ్రమ మాసోత్సవం

**నేరెడ్ మెట్, ఆగస్టు 25:ప్రభాతవార్త.**
వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో, బాసర క్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలోని శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం (కోటి పార్థివలింగ స్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరం)లో మాసోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా దీపారాధన, కలశస్థాపన, పుణ్యాహవచనం నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి, కోటి పార్థివలింగాలతో కూడిన ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. గణపతి, నవగ్రహ, రుద్ర, సరస్వతి హోమములు, భూదాన సంకల్పపూజ అనంతరం అన్నదానం ఘనంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా, హైదరాబాద్‌కు చెందిన భానోజి నృత్యాలయ వ్యవస్థాపక అధ్యక్షులు, నాట్య గురువు శ్రీమతి గంగాభవాని శిష్యులు తన్మయి, ఆద్య, జ్ఞాన్వి, హన్సిక, లక్షిత, లక్ష్మకాంత్, శ్రావణి, మధు శ్రీ, ప్రవళిక, హస్విత, రేణుశ్రీ, వైష్ణవి, వర్షిత, శ్రీజ, తేజస్విని, వర్షిని, పావని, సంహిత, స్వనంది, హరిణి, హన్విక, నందిత, గౌరీ నందన, కే. తేజస్విని తదితరులు అద్భుతమైన నృత్యాభినయాలతో కళాప్రియులను మంత్రముగ్ధుల్ని చేశారు. పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ, భావాలకు అద్దం పట్టిన నృత్యాంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఆసక్తిగల నాట్య గురువులు తమ శిష్యుల ప్రదర్శనలను ఇవ్వాలనుకుంటే, 9948332032 నంబర్‌కి సంప్రదించి తమ సంస్థ పేరును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో దీపాలి నరేంద్ర గందేవార్, సుహాసిని సందీప్ గందేవార్, పోలిశెట్టి శ్రీనివాస్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.